

అభివృద్ధిని చూసి..

నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మారోసారి తనకు ఓటువేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి అన్నారు. 10లో▸



నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి హెచ్చరించారు. 10లో▸

తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

సాక్షి, సిటీబ్యూరో: రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయని అందుకు పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరే కారణమని హోంశాఖ మంత్రి మహమ్మూద్ అలీ అన్నారు. గురువారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ఆయన డీజీపీ అంజనీకుమార్‌తో కలిసి ప్రారంభించారు.

న్యూస్‌రీల్

ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి



నోటిఫికేషన్ కాపీలు దహనం చేస్తున్న ఏఎన్‌ఎంలు

ఇబ్రహీంపట్నం రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ ఇండస్ట్రియల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ డిమాండ్ చేశారు. కొద్ది రోజులుగా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె గురువారం 9వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా దత్తు నాయక్ మాట్లాడుతూ.. సెకండ్ ఏఎన్‌ఎంలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాద బీమా రూ.50 లక్షలు ఇవ్వాలని, విధి నిర్వహణలో చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేస్తామని చెప్పిన కేసీఆర్ మాట తప్పారని మండిపడ్డారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దేవేందర్‌గౌడ్, ఏఎన్‌ఎంలు పద్మ, సువర్ణ, అరుణ, సునీత, మనెమ్మ, జయమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ



మాట్లాడుతున్న కౌన్సిల్‌ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్‌పర్సన్ లీలాలక్ష్మారెడ్డి

కడ్తాల్: పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ ఆధారపడి ఉందని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సీజీఆర్) చైర్‌పర్సన్ లీలాలక్ష్మారెడ్డి అన్నారు. అన్మాస్‌పల్లి సమీపంలోని ఎర్త్ సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ, కౌన్సిల్‌ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్తంగా నిర్వహించిన ఎర్త్ క్లబ్-యంగ్ ఎర్త్ లీడర్ శిక్షణ కార్యక్రమం గురువారం సాయంత్రం ముగిసింది. శిక్షణ కార్యక్రమానికి రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాలకు చెందిన సైన్స్ అధికారులతో పాటు, 30 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లీలాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ఉపాధ్యాయులు, అధికారులకు వర్క్‌షాప్ సర్టిఫికెట్స్ ను అందజేశారు. కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షుడు రవీంద్ర, సీజీఆర్ వ్యవస్థాపకుడు లక్ష్మారెడ్డి, నేషనల్ న్యూట్రిషన్ సైంటిస్ట్ డాక్టర్ మహేశ్వర్, శాస్త్రవేత్తలు సా యిబాస్కర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, గాయ కులు లెనిన్‌బాబు, వసంతలక్ష్మి, డాక్టర్ ప్రియాకుమారి, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సైన్స్ అధికారులు, సీజీఆర్ ప్రతినిధులు, వివిధ జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ఆరా

షాద్‌నగర్‌రూరల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పనితీరును అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ గురువారం పరిశీలించారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఎంపీపీ ఖాజాఇద్రీస్‌అహ్మద్, జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లెప్రకృతివనం, మొక్కల పెంపకం, డంపింగ్‌యార్డు, శ్మశానవాటిక, క్రీడా ప్రాంగణం, మురుగు కాలువల నిర్వహణ, సీసీ రోడ్ల ఏర్పాటువంటి అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేసేందుకు గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై గ్రేడింగ్ విధానంలో ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వినయ్‌కుమార్, ఎంపీఓ గిరిరాజు, కార్యాలయ సూపరింటెండెంట్ శారద, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌తో జేపీఎస్‌లు

అంతా భూ మాయ

కొత్తూరు మండలం పెంజర్లలోని సర్వే నంబర్ 255లో 52 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. కొంత భూమిని గత ప్రభుత్వాలు 27 మందికి అసైన్డ్ చేశాయి. ఒక దస్త్రంలో అసైన్డ్‌గా.. మరో దస్త్రంలో పట్టాగా నమోదైంది. ఈ విలువైన భూములపై కొంత మంది రియల్టర్ల కన్నుపడింది. వీరికి రెవెన్యూ అధికారులు తోడయ్యారు. సాధారణంగా సాయంత్రం నాలుగు గంటలకే ఆఫీసుకు తాళాలు వేసి, ఇంటికి వెళ్లే అధికారులు జూలై 25న ఏకంగా రాత్రి తొమ్మిది గంటల వరకు ఆఫీసులో నే ఉండి ఈ భూములకు రిజిస్ట్రేషన్ చేయడం విశేషం. ఈ సమయంలో తహసీల్దార్ బయట ఉండి.. నయాబ్ తహసీల్దార్‌తో తతంగాన్ని నడిపించినట్లు తెలిసింది.

శంకర్‌పల్లి మండలం కొండకల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 555లో 117.16 ఎకరాల జిలా దాఖలా భూములు ఉన్నాయి. 97 మంది స్థానిక రైతులు ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్నారు. అప్పటి వరకు వీరి పేరున ఎలాంటి రికార్డులు లేవు. విలువైన ఈ భూములపై కొంత మంది పెద్దల కన్నుపడింది. రెవెన్యూ అధికారుల సహకారం లభించింది. రూ.300 కోట్లకుపైగా విలువ చేసే 22 ఎకరాల భూమి రెండు నెలల క్రితం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లింది. ప్లాన్ ప్రకారం తహసీల్దార్ సెలవులో వెళ్లి.. నయాబ్ తహసీల్దార్‌తో పని కానిచ్చేశారు. అప్పటి వరకు నిషేధిత జాబితాలో ఉన్న ఆ విలువైన భూమి ఆ తర్వాత కాస్తా పట్టా భూమిగా మారిపోయింది.

నగరానికి చెందిన గుండేరావు పాంపాడ్ తన కుమారుని స్మారకార్థం 1938లో లాల్‌దర్వాజాలో వెంకట్రావ్ మెమోరియల్ స్కూలు ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో పాఠశాలకు ఎలాంటి ఆర్థిక ఇ బ్బందులు తలెత్తకుండా నందిగామ మండల పరిధి బెంగళూరు జాతీయ రహదారికి సమీపంలో 102 ఎకరాలు కొనుగోలు చేసి, 1940లోనే ఆయన తన కుమారుడి పేరున ఏర్పాటు చేసిన ట్రస్టుకు రాసిచ్చేశారు. ఈ భూములు అమ్మడం, కొనడం నిషేధం. వివాదాస్పద ఈ భూములపై న్యాయస్థానాల్లో పలు కేసులు నడుస్తున్నాయి. విలువైన ఈ భూములపై రియల్టర్ల కన్ను పడింది. రెవెన్యూ అధికారుల సహకారం అందింది. అంతే జూలై 12న రాత్రికిరాత్రే నాయబ్ తహసీల్దార్ ఇందులోని 35.01 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తుల పేరున రిజిస్ట్రేషన్ చేశారు. మధ్యాహ్నం స్లాట్ బుక్ కావడం, సర్వర్ బిజీగా ఉండటంతో రాత్రి వేళ రిజిస్ట్రేషన్ చేయాల్సి వచ్చిందని నయాబ్ తహసీల్దార్ చెబుతుండటం కొసమెరుపు.



వివాదాస్పద భూములకు రిజిస్ట్రేషన్లు

- రియల్టర్లతో రెవెన్యూ అధికారుల కుమ్మక్కు
- నిషేధిత జాబితాలోనూ స్లాట్‌బుక్
- సర్కారు భూములను కాపాడటంలో నిర్లక్ష్యం

సాక్షి, రంగారెడ్డిజిల్లా: కంచే చేనుమేసిన చందంగా ప్రభుత్వ భూములు కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు.. ప్రజాప్రతినిధులు రియల్టర్లతో కలిసి ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్నారు. కొత్తూరు, నందిగామ, శంకర్‌పల్లి మండలాల్లోనే కాదు జిల్లాలో అనేక మండలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కళ్ల ముందే ఖరీదైన భూములు కరిగిపోతుండటం, పెద్దలు గద్దల్లా వాలిపోతుండటం, స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేసినా.. కోర్టుల్లో స్టే ఉన్నా..రెవెన్యూ అధికారులు ఇవేవీ పట్టిం చుకోకుండా రాత్రి పొద్దు పోయిన తర్వాత ఆయా భూములకు గుట్టుగా రిజిస్ట్రేషన్లు చేస్తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వివాదాస్పద ఈ భూముల రిజిస్ట్రేషన్లకు ధరణితో స్లాట్ ఎలా బుక్ అవుతుందనేదీ? అంతు చిక్కడం లేదు. భూ రిజిస్ట్రేషన్లలో కీలకమైన తహసీల్దార్లు ఈ వివాదాస్పద భూములకు రిజిస్ట్రేషన్ సమయంలో లీవ్‌లో వెళ్లి.. నయాబ్ తహసీల్దార్లతో పనులు కానిచ్చేస్తుండటం విశేషం.

యజమానికి తెలియకుండా రిజిస్ట్రేషన్లు

కొత్తూరు మండలం తిమ్మాపూర్‌కు చెందిన కొండా అంజయ్యకు సర్వే నంబర్ 97లో 3.37 ఎకరాల భూమి ఉంది. ఆయన మరణం తర్వాత ఆ భూమి ఆయన భార్యపేరున బదిలీ అయ్యింది. దీనిలో 3 ఎకరాలు పత్తిపాటి శ్రీధర్ 2019లో కొనుగోలు చేశారు. ఇందులో రెండు ఎకరాల భూమిలో వెంచర్ చేసేందుకు హెచ్‌ఎండీఏకు దరఖాస్తు చేసుకున్నారు. ఒకవైపు ఈ ప్రక్రియ కొనసాగుతుండగా.. మరోవైపు ఇదే సర్వే నంబర్‌లోని భూమిపై మరో వ్యక్తికి పాసు బుక్ జారీ కావడం విశేషం. అటు భూవారసులకు, ఇటు కొనుగోలు చేసిన రియల్టర్లకు తెలియకుండా ఈ భూమి ఎలా మరో వ్యక్తి పేరున రిజిస్ట్రేషన్ అయిందనేదీ అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది.

అసైన్డ్ నుంచి పట్టాగా మార్పు

- శంషాబాద్ మండలం మదనపల్లి రెవెన్యూ కొత్తతండాలో సర్వే నంబర్ 50లో 559 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. 1962లో 145 మంది పేదలకు అప్పటి ప్రభుత్వం అసైన్డ్ చేసింది. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ విలువైన భూములపై రియల్టర్ల కన్నుపడింది. 22 ఎ జాబితాలో ఉన్న అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చేసి.. పెద్దల పేరున రిజిస్ట్రేషన్లు చేయడం గమనార్హం.
- మహేశ్వరం మండలం మంకాల్ పరిధిలో శంషాబాద్ విమానాశ్రయానికి అతి సమీపంలో 25.32 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. 1982లో అప్పటి ప్రభుత్వం పది మంది రైతులకు అసైన్డ్ చేసింది. రూ.325 కోట్ల విలువైన ఈ భూములపై రియల్టర్ల కన్నుపడింది. పక్కనే ఉన్న పట్టా భూములు కొనుగోలు చేసి.. వాటికి ఆనుకుని ఉన్న అసైన్డ్ భూముల్లోనూ వెంచర్ ఏర్పాటు చేశారు. వీరికి రెవెన్యూ అధికారులు తోడయ్యారు. స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు.

హెచ్‌ఎండీ భూములు ఖతం

- శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 626/1లోని 360.11 ఎకరాల భూమిని ప్రభుత్వం హెచ్‌ఎండీఏకు కేటాయించింది. ఓఆర్‌ఆర్‌కు ఆనుకుని ఉన్న రూ.280 కోట్లకు పైగా విలువ చేసే 28 ఎకరాల భూమిని కొంత మంది రియల్టర్లు కబ్జా చేశారు. వీరికి రెవెన్యూ, సబ్‌రిజిస్ట్రార్లు సహకరించారు. ఇంకేముంది అక్రమంగా లే అవుట్లు చేసి అమ్ముకున్నారు.
- గోపన్‌పల్లిలోని 36.71/1, 72/2 సర్వే నంబర్లలో 5.30 ఎకరాల్లో ఈద్గవాని చెరువు ఉంది. రూ.300 కోట్లకుపైగా విలువ చేసే ఈ భూమిపై రియల్టర్ల కన్నుపడింది. దీనికి ఆనుకుని 2.20 ఎకరాల శిఖం పట్టా భూమి కూడా ఉంది. ఇప్పటికే 4.20 ఎకరాలకుపైగా చెరువును పూడ్చేసి, చదును చేశారు.

'ధరణి'లో భారీగా దరఖాస్తులు

ఆగస్టు 15 నాటికి జిల్లా వ్యాప్తంగా 'ధరణి' పోర్టల్‌కు 1,92,827కు పైగా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 1,64,718 పరిష్కరించారు. మరో 28,109 పెండింగ్‌లో ఉన్నాయి. దరఖాస్తు చేసి, ఆరు నెలలైనా వాటిని అంగీకరించడమో..? తిరస్కరించడమో? చేయక పోవడంతో ఆటోమేటిక్‌గా ఆయా దరఖాస్తులు రద్దవుతున్నాయి. బాధితులు మళ్లీ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి వస్తోంది. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణికి 250 నుంచి 350పైగా అర్జీలు అందుతుండగా, వీటిలో 90 శాతానికి పైగా ధరణి పోర్టల్‌కు సంబంధించినవే కావడం గమనార్హం.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక దిగుబడులు

జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి డాక్టర్ సునందరెడ్డి



అయిల్‌పాం సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న సునందారెడ్డి

షాబాద్: ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక దిగుబడులు పొందొచ్చని జిల్లా ఉద్యానవనశాఖ, పట్టుపరిశ్రమ అధికారి డాక్టర్ సునందారెడ్డి పేర్కొన్నారు. సర్దార్‌నగర్‌లోని అమృతరాజు వ్యవసాయ క్షేత్రంలో సేవాస్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ సహకారంతో గురువారం ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆయిల్‌పామ్ సాగు యాజమాన్య పద్ధతులను వివరించారు. రైతులు ప్రభుత్వ సహకారంతో ఇజ్రాయిల్ తరహాలో పంటల సాగు చేయాలని సూచించారు. ఆయిల్‌పాం కంపెనీ ఎండీ రఘు, సంజయ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే తమ కంపెనీ ద్వారా నాణ్యమైన మొక్కలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల హెచ్‌ఓ అశోక్, ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

షాద్‌నగర్‌రూరల్: ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన విద్యార్థినులు నాగర్‌కర్నూల్ మహిళా డిగ్రీ కళాశాలలో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సుజాత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఎస్సీ (ఎంపీసీ, ఎంఎస్‌సీ, ఎంబీజెడ్‌సీ, బీజెడ్‌సీ, బీకాం (కంప్యూటర్స్) కోర్సుల్లో మొదటి సంవత్సరంలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయ డం జరుగుతుందన్నారు. ఇంటర్మీడియెట్‌లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు దోస్త్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 93903 57980, 79956 60881 నంబర్లలో సంప్రదించాలన్నారు.

త్రిమూర్తులు



- ఉమ్మడిజిల్లా నుంచి ముగ్గురు అమాత్యులు
- విద్యాశాఖ మంత్రిగా సబితారెడ్డి
- కార్మికశాఖ మంత్రిగా చామకూర మల్లారెడ్డి
- తాజాగా మంత్రి వర్గంలోకి పట్నం మహేందర్‌రెడ్డి

సాక్షి, రంగారెడ్డిజిల్లా: ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లాకు అరుదైన అవకాశం లభించింది. కేబినేట్‌లో జిల్లా నుంచి ముగ్గురికి చాన్స్ దక్కింది. వీరిలో ఇద్దరు ఎమ్మెల్యేలు కాగా, మరొకరు ఎమ్మెల్సీ. కరీంనగర్ జిల్లా నుంచి కూడా ముగ్గురు నేతలు మంత్రి మండలికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ.. సామాజిక సమీకరణాల్లో భాగంగా ఒకటి ఓసీ, మరొకటి బీసీ, ఇంకోటి ఎస్సీ సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పించారు. మన జిల్లాలో ఒకే సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు నేతలకు కేబినెట్‌లో అవకాశం కల్పించడం విశేషం. మేడ్చల్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన చామకూర మల్లారెడ్డి ఇప్పటికే కార్మికశాఖ మంత్రిగా, మహేశ్వరం నుంచి విజయం సాధించిన పటోళ్ల సబితారెడ్డి విద్యాశాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. ఏడాదిన్నర క్రితం ఉమ్మడి జిల్లాల స్థానిక సంస్థల శాసనమండలి అభ్యర్థిగా గెలుపొందిన పట్నం మహేందర్‌రెడ్డికి మంత్రి మండలిలో చోటు కల్పించింది. మరో మూడు నెలల్లో సాధారణ ఎన్నికలు ఉండగా, కేబినెట్ విస్తరణ చేపట్టి.. జిల్లాకు చెందిన నేతకు అవకాశం కల్పించడం రాజకీయంగా ప్రాధాన్యత చేకూరింది. మహేందర్‌రెడ్డి 2014లో టీఆర్‌ఎస్ నుంచి గెలుపొంది, అప్పటి కేబినెట్లో రవాణాశాఖ మంత్రిగా పనిచేశారు. ప్రస్తు తం రెండోసారి మంత్రి పదవి వరించింది. ఆయన కు ఏ పోర్ట్‌ఫోలియో ఇవ్వనున్నారనే అంశంపై స్పష్ట త లేదు. వైద్య ఆరోగ్యశాఖ అప్పగించే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

పాటకు మరణం లేదు

- గద్దర్ సంస్మరణ సభలో ప్రజాగాయకురాలు విమలక్క



గద్దర్ సంస్మరణ సభలో పాటపాడుతున్న విమలక్క

ఆమనగల్లు: ప్రజా గాయకుడు గద్దర్ మృతితో ప్రశ్నించే గొంతుక మూగబోయిందని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకురాలు, ప్రజాగాయకురాలు విమలక్క అన్నారు. పాటకు మరణం లేదని, గాయకులు భౌతికంగా లేకపోయినా వారి ఆటాపాటా ప్రజల్లో జీవించే ఉంటుందని చెప్పారు. ఆమనగల్లు పట్టణంలో ఆలేటి నారాయణసాగర్ ఫంక్షన్‌హాలులో గురువారం ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ నిర్వహించారు. ప్రజాగాయకురాలు విమలక్క, గద్దర్ కుమార్తె వెన్నెల, దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జేబీ రాజు, చిందు డైరెక్టర్ లిల్లె సురేష్, గద్దరన్న అభిమాన సంఘం అధ్యక్షుడు సీఎల్ యాదగిరి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేడ్కర్, పూలే జాతర వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాకర్ అధ్యక్షతన జరిగిన సభలో విమలక్క మాట్లాడుతూ.. గద్దర్ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలన్నారు. గద్దర్ సేవలను ప్రభుత్వం గుర్తించి హైదరాబాద్‌లో గద్దర్ స్థూపంతో పాటు స్మృతి వనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇక ఆటలు సాగవు

- రెండుసార్లు అవకాశం ఇస్తే కేసీఆర్ నమ్మించి మోసం చేశాడు
- తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే

చేవెళ్ల: రెండుసార్లు అవకాశం ఇస్తే కేసీఆర్ నమ్మించి మోసం చేసి ప్రజల సొమ్ము దోచుకున్నాడని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే అన్నారు. ఇక ఆటలు, మాయమాటలు సాగవన్నారు. మండల కేంద్రంలోని కేవీఆర్ గ్రౌండ్‌లో జరిగే ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ప్రజాగర్జన సభ స్థలాన్ని గురువారం ఆయన ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్‌చౌదరి, మున్సుపర్ అలీఖాన్, విశ్వనాథం, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు వేంనరేందర్‌రెడ్డి, కేఎల్లార్, మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డితో కలిసి పరిశీలించారు. యువత బలిదానాలను చూసి చలించిన సోని యాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని మండిపడ్డారు. రెండుసార్లు అవకాశం ఇచ్చినా ప్రజలకు చేసిందేమీ లేకపోగా తన కుటుంబ ఆస్తులను పెంచుకున్నాడని ఆరోపించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల చుట్టూ ఉన్న విలువైన భూములను అమ్ముకొని మళ్లీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు. లిక్కర్ కేసులో కూతురు కవితను కాపాడుకునేందుకు ఢిల్లీలో బీజేపీతో కలిసిపోయాడన్నారు. ఈ కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి జైల్లో ఉన్నాడని కవిత మాత్రం ఎందుకు అరెస్ట్ కాలేదో ప్రజలు ఆలోచించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌పార్టీని ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు గౌరీసతీష్, మధుసూదన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, నియోజకవర్గం నాయకులు సత్యనారాయణరెడ్డి, వసంతం, వెంకటస్వామి, దర్శన్, దేశమొళ్ల అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాణిక్‌రావు ఠాక్రే

తడిసి మోపెడే!

బీఆర్‌ఎస్ అభ్యర్థులకు 'ఎన్నికల ఖర్చు' ఫోబియా



- మూడు..నాలుగు నెలల ముందే సీట్లు ఖరారవడంతో కంగారు
- చవితి చందాలు..దసరా మామూళ్లు..'సోషల్' గుబులు
- టికెట్ దక్కిన ఆనందం ఓవైపు.. వ్యయ 'ప్రయాసలు' మరోవైపు..
- ఒక్కో అభ్యర్థి ఖర్చు రూ.50 కోట్లకు పైమాటేనని అంచనా

సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ పరిధిలో తిరిగి టికెట్లు లభించిన బీఆర్‌ఎస్ అభ్యర్థులకు టికెట్లు దక్కిన ఆనందం మూడు రోజులు కూడా నిలవలేదు. ఇప్పటినుంచే చేయాల్సిన ఖర్చు తలచుకొని వారి ఆనందం ఆవిరైందంటున్నారు. ఎన్నికలకు నెల ముందు అభ్యర్థుల్ని ప్రకటిస్తే ఆ నెలరోజులు ఖర్చు చేస్తే సరిపోయేది. మూడు నాలుగు నెలల్లో ఎప్పుడు పోలింగ్ జరుగుతుందో తెలియదు. అప్పటిదాకా దేనికీ వెనుకాడకుండా ఖర్చు చేయాల్సిందే. 'కార్యకర్తలు, అభిమానులు నిత్యం వెంట ఉండేలా చూసుకోవాలి. బస్తీలు, కాలనీలు, సంఘాల వారీగా సమావేశాలు నిర్వహించాలి. వారందరినీ కలుపుకోవాలి. ఇంటింటికీ వెళ్లి తల్లో నాలుకలా మసలుకోవాలి. ఇవన్నీ చేయాలంటే వెంట మందీమార్బలం, ఆర్భాటం, హడావుడి చేయాల్సిందే. అందుకు కార్యకర్తలకు ఉదయం టిఫిన్ల నుంచి మొదలుపెడితే రాత్రి మందు విందుల వరకు ఖర్చు చేయాల్సిందే. నియోజకవర్గంలో శుభకార్యాలైనా, మంచైనా చెడైనా వెళ్లాలి. పేదల కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే వెళ్లి పరామర్శించాలి. ఖర్చుల నిమిత్తం డబ్బు అందజేయాలి. ఇలా ఒకటా రెండా.. దేనికైనా డబ్బు వెదజల్లాల్సిందే..తప్పదు. లేకుంటే వెంట వచ్చే వారుండరు. అభ్యర్థికి బలం లేదనే ముద్ర పడుతుంది' అని ఓ అనుభవమున్న రాజకీయ వేత్త వ్యాఖ్యానించడం గమనార్హం.

పార్టీ కార్యక్రమాలకు..

ఈలోపున పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాలూ అభ్యర్థులే దగ్గరుండి నిర్వహించాలి. అందుకు మందీ మార్బలాన్ని సమకూర్చాలి. ముఖ్యనాయకులు సమావేశాలు ఏర్పాటుచేస్తే జనాన్ని సమీకరించాలి. పార్టీ తరఫున నగరం పరిసరాల్లో జరిగే భారీ సభలకూ జనాన్ని తీసుకువెళ్లాలి. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రచారం చేయాలి. ఊరికే ఎవరూ రారు..ప్రయాణ సదుపాయంతో పాటు నగదూ అందజేయాలి.

ప్రచారానికి...

ఇప్పుడు ప్రచార సరళి మారింది. గతంలోలా కరపత్రాలు, పోస్టర్లు, గోడరాతలు మాత్రమే సరిపోవు. అసలే సోషల్ మీడియా కాలం. అనుకూల ప్రచారం బాగా వైరల్‌అయ్యేలా చూసుకోవాలి. ఇప్పటికే చేసిన పనులు, చేయబోయే కార్యక్రమాల గురించి ప్రముఖులచే పాటలు రాయించాలి. పాడించాలి. యూట్యూబ్ చానళ్లలో మారుమోగి పోవాలి. దీనికి వ్యయం చేయక తప్పదు.

పండుగల వేళ..ప్రచారం రూటే వేరు

అసలే శ్రావణ మాసం. ఇకనుంచి అన్నీ పండుగలే. వినాయకచవితి, దసరా, దీపావళి వంటి ముఖ్య పండుగలెన్నో ఉన్నాయి. వినాయక మంటపాల వద్ద పేరు మారుమోగి పోవాలంటే మండపాలు ఏర్పాటు నుంచి నవరాత్రులు ముగిసేంత దాకా ఏర్పాట్లు చేయాలి. ఎన్నో మండపాలకు చందాలివ్వాలి. ముగింపు రోజున భారీ కార్యక్రమాలు నిర్వహించాలి.

ఖర్చే ఖర్చు..

'ఇవన్నీ తలచుకుంటే అన్నకు నిద్ర పట్టడం లేదంటూ వ్యాఖ్యానించాడు కోర్‌సిటీలోని ఓ అభ్యర్థికి దగ్గరి వాడైన డివిజన్‌స్థాయి నేత'. ఓటర్ల జాబితాలు చూసి పేర్లు లేనివాళ్లను చేర్పించాలి. మచ్చిక చేసుకోవాలి. యువతకు, బస్తీసంఘాలకు పనులు చేయాలి.కోరింది ఇవ్వాలి. ఇక చివరి రోజుల్లో పంపిణీల సంగతి సరేసరి అంటూ చిట్టా బయట పెట్టాడు. ఇక శివారు నియోజకవర్గాల్లో ఖర్చు కోర్‌సిటీ కంటే డబుల్‌గా ఉంటుంది. అక్కడ ఓటర్లు ఎక్కువ, అవసరాలు ఎక్కువ. డిమాండ్ కూడా ఎక్కువే. ఎంతలేదన్నా అభ్యర్థికి కనీసం రూ.50 కోట్లు ఖర్చు కానుందని అంచనా. భారీగా ఖర్చు చేసేవారు అంతకు రెట్టింపు చేయాల్సిన పరిస్థితి. దీంతో ఇప్పటినుంచే డబ్బులు సమకూర్చుకునే పనిలో పడ్డట్లు చెబుతున్నారు. టికెట్లు కాస్త ఆలస్యంగా ఇస్తే కాస్త ఖర్చయినా తగ్గేదని ఓ సిట్టింగ్ ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. టికెట్ వచ్చేంతదాకా ఒక టెన్షన్. వచ్చాక మరో టెన్షన్ అంటూ మరో సిట్టింగ్ సన్నిహితుల వద్ద వాపోయినట్లు తెలిసింది. ఎక్కువో తక్కువో, సొంతడబ్బులో, పార్టీ ఇచ్చే ఫండో ఏదైనా కానీ గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాలకు వెరసి దాదాపు రూ.1500 కోట్లకు పైగా ఖర్చు కాగలదని ఒక అంచనా.

మేకగూడలో పశువైద్యాధికారుల బృందం

హైకోర్టు ఆదేశాల మేరకు
స్థానిక పరిశ్రమలపై విచారణ



గ్రామస్తులుతో మాట్లాడుతున్న పశువైద్యాధికారులు

నందిగామ: మండల పరిధిలోని మేకగూడలో పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యంతో పంటలు దెబ్బతినడంతో పాటు పశువులు మృత్యువాత పడుతున్నాయని గతంలో కొంతమంది గ్రామస్తులు హైకోర్టులో పిటిషన్ వేశారు. కాగా హైకోర్టు ఆదేశాలతో జిల్లా పశువైద్యాధికారుల బృందం గురువారం మేకగూడలో విచారణ చేపట్టారు. గ్రామశివారులోని ప్రైవేట్ పరిశ్రమలు వెదజల్లే కాలుష్యంతో ఇబ్బందులకు గురవుతున్నామని 56 మంది రైతులు, గ్రామస్తులు జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ అంజిలప్ప, డాక్టర్ విజయ్ కుమార్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ విష్ణువర్ధన్‌కు వివరించారు. అధికారుల బృందం స్థానికంగా పరిశీలన చేసి వివరాలను సేకరించారు. కాగా పిటిషన్లు వేసిన వారిలో మేకగూడ గ్రామానికి చెందినవారే కాకుండా కొంతమంది స్థానికేతరులు కూడా ఉన్నారని గ్రామస్తులు ఆరోపించారు. పారిశ్రామికవేత్తలను ఇబ్బందులకు గురిచేయాలని ఇలాంటి పిటిషన్లు వేసినట్లు వారు ఆరోపించారు. అయితే పూర్తిస్థాయి విచారణ అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని వైద్యబృందం తెలిపింది.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- ఫార్మాసిటీతో యాచారం మండలానికి మహర్దశ
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

యాచారం: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నేను చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసే మారోమారు తనకు ఓటువేసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. యాచారం మండల పరిధిలోని గునుగల్, చౌదర్‌పల్లి, కొత్తపల్లి, చింతపట్ల గ్రామాల్లో రూ.5కోట్లకు పైగా నిధులతో గురువారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఇప్పటికే రూ.వేలాది కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. మరోమారు ఎమ్మెల్యేగా గెలిపిస్తే రాష్ట్రంలోనే ఇబ్రహీంపట్నంను ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. కేవలం ఎన్నికలపుడే గ్రామాల్లోకి వచ్చే నేతలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

సరిహద్దు రోడ్లకు మహర్దశ..

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని పలు మండలాల సరిహద్దు రోడ్లకు మహర్దశ పట్టనుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.రెండున్నర కోట్ల నిధులతో మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం మాడ్గుల్ మండలం నాగిళ్ల సరిహద్దు రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు శంకుస్థాపన చేశారు. రూ.25 కోట్లకు పైగా నిధులతో మంచాల, ఇబ్రహీంపట్నం, యాచారం మండలాల్లోని సరిహద్దు మండలాల రోడ్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఫార్మాసిటీతో యాచారం మండలంలో ఊహించని అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంత రైతులెవరూ వ్యవసాయ భూములు అమ్ముకోవద్దని సూచించారు. పరిశ్రమలు తరలిరావడంతో నిరుద్యోగ సమస్య తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుకన్య, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఇందిర, నర్సింహారెడ్డి, సరిత, హబీబుద్దీన్, లక్ష్మమ్మ, సుమతమ్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తరగతిగదిలో పాఠాలు బోధిస్తుండగా..

గుండెపోటుతో ప్రధానోపాధ్యాయుడి మృతి



జంగయ్య (ఫైల్)

కేశంపేట: మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న జంగయ్య (55) తరగతిగదిలోనే గుండెపోటుకు గురై మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. జంగయ్య గురువారం పాఠశాల గదిలో పాఠాలు బోధిస్తూ అకస్మాత్తుగా కిందపడిపోయారు. గ్రామస్తులు అతడిని షాద్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యలోనే జంగయ్య మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. ప్రాథమిక పాఠశాలలో 8 సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయుడిగా జంగయ్య విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడి మృతిపట్ల ఇన్‌చార్జి మండల విద్యాధికారి మనోహర్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాససాగర్, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రవికుమార్, ఉపాధ్యాయులు సంతోష్‌బాబు, అరుణజ్యోతి తదితరులు సంతాపం ప్రకటించారు.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT L.B.NAGAR
GWOP.No. 76 of 2023

Between :
1. Matta Shashikala
2. Matta Paramesh
(In the matter of minor Matta Aishwarya D/o.Matta Paramesh, aged 10 years, Occ: Student) ...PETITIONER
AND
All concerned ...RESPONDENTS

To,
All concerned
Sir/Madam,

Whereas the petitioners have filed the above case praying the Hon'ble court to permit the petitioners to appoint as guardian to Matta Aishwarya and thereby permit them to sell the schedule property and the same is posted to 14-09-2023.

Now the Hon'ble court both order any person/s who have objection or the aforesaid relief appear before it on 14-09-2023 at 10-30 A.M either in person or through advocate, failing which the case will be decided as per law.

SCHEDULE PROPERTY

All that the open plot bearing No.13 North part, adm.82 Sq.Yds. in Sy.No. 663, situated at Amangal village and mandal, Ranga Reddy District bounded by: **NORTH:** Plot No.7 **SOUTH:** Plot No.13 South part, **EAST** : Plot No.14, **WEST:** 18' wide road.

(BY ORDER OF THE COURT)

B.VIJAYA SIMHA REDDY
Advocate
Plot No.175, Mithila Nagar, RCI Road, Jillelaguda, Hyd-97. Cell: 9032120208

బాలికపై లైంగికదాడి కేసులో..

నిందితుడికి 20 ఏళ్ల జైలు

కందుకూరు: బాలికపై లైంగిక దాడి కేసులో ఎల్‌బీనగర్ నాలుగో ఏడీజే కమ్ స్పెషల్ పోక్సో కోర్టు నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.25వేల జరిమానా విధించింది. సీఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని చిప్పలపల్లికి చెందిన ఓ బాలిక పుట్టుకతో మూగ మరియు మానసిక వికలాంగురాలు. ఆమె తల్లి చిన్నతనంలోనే చనిపోయింది. కాగా షాద్‌నగర్‌కు చెందిన దేవర సాయిలు కందుకూరు చౌరస్తా సీతారామశాస్త్రినగర్‌లో ఉంటూ పిట్టలు, జంతువులను వేటాడుతూ, భిక్షాటన చేస్తూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో 2016 ఆగష్టు 10వ తేదీన సాయంత్రం చిప్పలపల్లిలో తిరుగుతూ ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికను గుర్తించి లైంగికదాడికి పాల్పడ్డాడు. విషయాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం అదనపు పీపీ సునీత బాధితురాలి పక్షాన వాదనలు వినిపించారు. ఎల్‌బీనగర్ పోక్సో కోర్టు జడ్జి నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.25వేల జరిమానా విధించారు. బాధితురాలికి రూ.8లక్షల పరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తీర్పు వెల్లడించారు. కేసును పర్యవేక్షించిన సీఐలు విజయ్‌కుమార్, భాస్కర్, హెడ్ కానిస్టేబుల్ అనిల్‌కుమార్, కానిస్టేబుల్ శ్రీనివాస్.. రాచకొండ కమిషనర్ చౌహాన్, మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్ అభినందించారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి
- వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న జయలక్ష్మి

షాద్‌నగర్: వైద్య సిబ్బంది విధి నిర్వాహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి హెచ్చరించారు. పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రి ఆవరణలో లక్ష్య సాధనలో వెనకబడిన నందిగామ, కేశంపేట, చించోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, డీఈఓలతో గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన లక్ష్యాలను అధికమించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని అన్నారు. ఆరోగ్య కేంద్రాల పరిధిలో సిబ్బంది ఇంటింటికి తిరిగి గర్భవతుల వివరాలు సేకరించి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా గర్భిణులకు ఐరన్, ఫోలిక్ మాత్రలను పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసూతి సంఖ్యను పెంచాలని అన్నారు. అదేవిధంగా ప్రతి బుధ, శనివారాల్లో సంవత్సరంలోపు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన భాద్యత సిబ్బందిపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో వైద్యులు నిఖిత, స్రవంతి, తులసీ, ఎంపీహెచ్‌ఈఓ శ్రావణ్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్లు, డీఈఓలు పాల్గొన్నారు.

భర్త వేధింపులు తాళలేక..

ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య

ఆమనగల్లు: భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆమనగల్లు మున్సిపాలిటీలోని ఆదర్శనగర్ కాలనీలో చోటుచేసుకుంది. ఆమనగల్లు ఎస్‌ఐ బల్‌రాం తెలిపిన వివరాలు.. ఆమనగల్లు పట్టణానికి చెందిన అలివేలు(35)కి 2004లో కృష్ణయ్యతో వివాహం కాగా వారికి 13 ఏళ్ల కూతురు ఉంది. కొన్నేళ్ల క్రితం భర్తతో మనస్పర్థలు రావడంతో అలివేలు ఆమనగల్లుకు వచ్చి అద్దె ఇంట్లో ఉంటుంది. ఈ క్రమంలో 6 నెలల క్రితం ఆమనగల్లుకు చెందిన ప్రేమ్‌కుమార్‌ను ప్రేమించి వివాహం చేసుకుని ఆమనగల్లులోని ఆదర్శనగర్ కాలనీలో ఉంటుంది. కొంతకాలంగా భర్త ప్రేమ్‌కుమార్ తాగుడుకు బానిసై అలివేలును శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పెడుతున్నాడు. ఈ క్రమంలో వేధింపులను భరించలేని అలివేలు గురువారం ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతురాలి తమ్ముడు కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు.

చిరుత సంచారంపై ఆందోళన వద్దు

ఇబ్రహీంపట్నం ఎఫ్‌ఆర్‌ఓ విష్ణువర్ధన్‌రావు

ఇబ్రహీంపట్నం: చిరుత సంచారంపై ఆందోళన వద్దని.. అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఇబ్రహీంపట్నం ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ విష్ణువర్ధన్‌రావు తెలిపారు. వనస్థలిపురం, సాగర్ కాంప్లెక్స్ ఏరియాలో చిరుత కనిపించిందని బుధవారం రాత్రి ఓ ఫోన్‌కాల్ వచ్చిందని.. వెంటే అటవీ సిబ్బంది అక్కడికి వెళ్లి చిరుత ఆనవాళ్ల కోసం వెతికినట్లు చెప్పారు. బుధవారం రాత్రి, గురువారం ఉదయం చిరుత అడుగుజాడల కోసం వెతికామని, అదేవిధంగా సీసీ కెమెరాల్లో కూడా చూశామని ఎలాంటి ఆనవాళ్లు లభించలేదన్నారు. గుర్రంగూడ ఏవియేషన్ పరిసరాల వద్ద బోన్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందు జాగ్రత్త చర్యగా ఇబ్రహీంపట్నం అటవీ ప్రాంత ఫారెస్టు సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు చెప్పారు. సీసీ కెమెరాలు, బోన్‌లు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. అటవీ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని, ప్రజలు ఆందోళనకు గురికావొద్దని ఆయన తెలిపారు.

విద్యార్థి అదృశ్యం



ఆంజనేయులు (ఫైల్)

అబ్దుల్లాపూర్‌మెట్: కళాశాలకు చెందిన హాస్టల్‌లో ఉంటున్న ఓ విద్యార్థి అదృశ్యమైన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పీఎస్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని బ్రిలియంట్ కళాశాలలో డిప్లమా ద్వితీయ సంవత్సరం చదువుతున్న చాపల ఆంజనేయులు(16) కళాశాలలోని హాస్టల్‌లో ఉంటూ రోజూ కళాశాలకు వెళ్తుండగా.. అతని హాజరు గురించి ప్రతిరోజూ కళాశాల యాజమాన్యం అతని తండ్రికి సమాచారం ఇస్తుండేవారు. అయితే ఈనెల 21, 22 తేదీల్లో తన కొడుకు కళాశాలకు హాజరు కాలేదన్న సమాచారం మేరకు ఆంజనేయులు తండ్రి.. కొడుకుకు ఫోన్ చేయగా అతని స్నేహితుడు గంగాసాగర్ ఫోన్ ఎత్తి ఈ నంబర్‌ను తాను వాడుకుంటున్నట్లు తెలిపారు. దీంతో ఆంజనేయులు తండ్రి కళాశాల వద్దకు వచ్చి హాస్టల్ నిర్వాకులను తమ కుమారుడి ఎక్కడున్నాడని ప్రశ్నించగా ఈనెల 20న తమవద్ద ఆంజనేయులు రూ.500 తీసుకుని అబ్దుల్లాపూర్‌మెట్ కూడలి వద్దకు వెళ్లివస్తానని చెప్పి తిరిగి రాలేదని చెప్పారు. ఈ విషయమై హాస్టల్ వార్డెన్లు రవీందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డిపై అబ్దుల్లాపూర్‌మెట్ పీఎస్‌లో విద్యార్థి తండ్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి అదృశ్యం



షేక్ సైఫ్ (ఫైల్)

పహాడీషరీఫ్: జల్‌పల్లి గ్రామానికి చెందిన షేక్ కైసర్ కుమారుడు షేక్ సైఫ్(17) ఈనెల 23న ఇంటినుంచి చెప్పకుండా వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు అతిడి ఫోన్ నంబర్‌కు ప్రయత్నించగా స్విచ్ఛాఫ్ వచ్చింది.ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువులు వద్ద ఎంత గాలించినా ఫలితం లేకపోవడంతో.. అతని తండ్రి పహాడీషరీఫ్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఆచూకీ తెలిసిన వారు 87126 62367 నంబర్‌లో సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

'ట్రస్మా' కన్వీనర్‌గా బీరప్ప



మీర్‌పేట: తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా) రంగారెడ్డి జిల్లా మెంబర్‌షిప్ కన్వీనర్‌గా మీర్‌పేట కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ బీరప్ప, కోకన్వీనర్‌గా శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ.. జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను ఒకే తాటిపైకి తీసుకురావడంతో పాటు ప్రైవేటు పాఠశాలల సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు.

డ్రంకన్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలు

రాజేంద్రనగర్: డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుపడిన ముగ్గురికి జైలు శిక్ష విధించినట్లు రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బోస్ కిరణ్ వెల్లడించారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో.. మద్యం సేవించిన వాహనాలు నడిపిన 13 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. వారిని గురువారం 3వ స్పెషల్ ఎంఎం కోర్టులో మెజిస్ట్రేట్ నజీరుద్దీన్‌షా ముందు హాజరుపరిచామన్నారు.13 మందిలో ముగ్గురికి జైలు శిక్ష, ఇద్దరికి 3రోజుల చొప్పున, ఒకరికి ఐదు రోజుల జైలు శిక్ష విధించారన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన అంబులెన్స్

బైకిస్టు దుర్మరణం



రవీందర్ మృతదేహం

పహాడీషరీఫ్: ప్రాణాలను కాపాడాల్సిన అంబులెన్సే ఓ వ్యక్తి ప్రాణం తీసింది. అంబులెన్స్ డ్రైవర్ ర్యాష్ డ్రైవింగ్ చేయడంతో ఓ వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పహాడీషరీఫ్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సతీష్ తెలిపిన వివరాలు.. సూర్యాపేట జిల్లా మోతే మండలం సరికొండ గ్రామానికి చెందిన బానోతు రవీందర్(40) ఓ ప్రైవేట్ కంపెనీలో ప్రాజెక్ట్ మేనేజర్‌గా పనిచేస్తూ ఎల్.బి.నగర్‌లో నివాసం ఉంటున్నాడు. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు తుక్కుగూడ ఓఆర్‌ఆర్ సమీపంలో శ్రీశైలం హైవేపై బైక్‌పై రోడ్డు దాటుతుండగా కల్వకుర్తి నుంచి వేగంగా వచ్చిన అంబులెన్స్ అతడి బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో రవీందర్‌కు తీవ్ర గాయాలవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేపు జోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపిక

షాబాద్: జోనల్ స్థాయి క్రికెట్ పోటీలకు శనివారం క్రీడాకారుల ఎంపికను నిర్వహిస్తున్నట్లు షాబాద్ బాలుర ఉన్నత పాఠశాల పీడీ ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 సంవత్సరానికి ఎస్‌జీఎం(స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్) క్రీడల్లో భాగంగా శనివారం శంకర్‌పల్లి జోన్ క్రికెట్ సెలక్షన్స్‌ను షాబాద్ పీఆర్‌ఆర్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అండర్-14, అండర్-17 విభాగంలో కేజీబీవీ, మోడల్ స్కూల్స్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్ మండలాలకు చెందిన విద్యార్థులు బోనఫైడ్ సర్టిఫికెట్, సొంత క్రీడా పరికరాలతో పాల్గొనాలని సూచించారు. వివరాలకు 99480 67214, 91775 63936 నంబర్లలో సంప్రదించగలరని కోరారు.

బాధ్యతల స్వీకరణ

చేవెళ్ల: చేవెళ్ల సబ్‌రిజిస్ట్రార్‌గా దాసరి వెంకటరమణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల సబ్‌రిజిస్ట్రార్ల బదిలీల్లో భాగంగా ప్రభుత్వం చేవెళ్లలో సబ్‌రిజిస్ట్రార్‌గా ఉన్న రాజేంద్రకుమార్‌ను మేడ్చల్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌కు బదిలీ చేసింది. ఆయన స్థానంలో చేవెళ్లకు సికింద్రాబాద్‌లో చిట్‌ఫండ్ సబ్‌రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న దాసరి వెంకటరమణను చేవెళ్ల సబ్‌రిజిస్ట్రార్‌గా బదిలీ చేసింది. కార్యాలయ అధికారులు, సిబ్బంది వెంకటరమణను ఘనంగా సన్మానించారు. స్థానికంగా ఉన్న రైతు, రెవెన్యూ, ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరిస్తానని రాజేంద్రకుమార్ తెలిపారు.

బాలికపై లైంగికదాడి.. నిందితుడి పరార్

- ఆదిబట్ల పీఎస్‌లో కేసు నమోదు

ఇబ్రహీంపట్నం రూరల్: ఓ వ్యక్తి బాలికను నమ్మించి నిర్మానుష్య ప్రదేశంలోకి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడిన సంఘటన ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం తెల్లవారుఝామున చోటు చేసుకుంది. ఆదిబట్ల ఎస్‌ఐ వెంకటేష్ కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా గండేడ్ మండలానికి చెందిన బాలిక (16) యేడాది నుంచి తుర్కయంజాల్‌లోని తన అక్క వద్ద ఉంటుంది. ఈ క్రమంలో మహబూబ్‌నగర్‌లో బాలిక ఇంటి వద్ద నివాసం ఉండే నరేష్ తుర్కయంజాల్‌కు వచ్చాడు. అక్క ఇంట్లో నిద్రిస్తున్న బాలికకు ఫోన్‌చేసి ఇంట్లో నుంచి బయటకు రప్పించాడు. బుధవారం తెల్లవారుఝామున నిర్మానుష్య ప్రదేశంలోకి తీసుకెళ్లి లైంగికదాడి చేసి బాలికను వదిలేసి పరారయ్యాడు. తెల్లవారేసరికి బాలిక కోసం అక్క ఇంట్లో వెతకగా పైన టెర్రస్‌లో పడుకొని ఉంది. ఇక్కడ ఎందుకు పడుకున్నావని అక్క ఆరాతీయగా ఏమీ చెప్పలేదు. గురువారం తల్లిదండ్రులను రప్పించి మందలించడంతో అత్యాచార విషయాన్ని చెప్పి బోరున విలపించింది. ఈ మేరకు ఆదిబట్ల పీఎస్‌లో బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోలీసులు నరేష్ ఆచూకీ కోసం వెతుకుతున్నారు.

వివాహిత దారుణ హత్య

- తాగినమైకంలో విచక్షణారహితంగా కొట్టిచంపిన భర్త
- సంఘాయిపల్లిలో విషాదం



కమలమ్మ మృతదేహం

తలకొండపల్లి: తాగిన మైకంలో భార్యను కొట్టిచంపాడో కసాయి భర్త. మండల పరిధిలోని సంఘాయిపల్లిలో బుధవారం రాత్రి ఈ అమానుష సంఘటన చోటు చేసుకుంది. తలకొండపల్లి ఎస్‌ఐ వెంకటేష్ యాదవ్ తెలిపిన కథనం ప్రకారం .. సంఘాయిపల్లికి చెందిన అంతారం కమలమ్మ (42), రాములు.. భార్యభర్తలు. స్థానికంగా వ్యవసాయ పనులతో పాటు, మేస్త్రీ పనులు చేసి జీవనం గడుపుతుండేవారు. వీరి ముగ్గురి కూతుళ్ల పెళ్లిళ్లు అయిపోయాయి. రాములు తరచుగా మద్యం తాగి భార్యతో గొడువ పడుతుండేవారు. అంతేగాకుండా ఆమెపై అనుమానం పెంచుకున్నాడు. ఈ క్రమంలో 23న రాత్రి తాగివచ్చి భార్యతో గొడవపడ్డాడు. తాగినమైకంలో ఇంట్లోనే ఉన్న పదునైన ఆయుధంతో భార్యపై దాడి చేశాడు. దీంతో కమలమ్మ అక్కడికక్కడే చనిపోయింది. మృతురాలి కుటుంబ సభ్యురాలు సుజాత గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీపీ రంగస్వామి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ వెంకటేష్‌యాదవ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లుసమాచారం. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ 100% పాస్ గ్యారంటీతో అక్టోబర్‌లో 10th, ఇంటర్ & జనవరిలో డిగ్రీ, పీజీ డిప్లొమా పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందండి. ఫెయిల్ అయినా రీకౌంటింగ్ ద్వారా పాస్, ఫైన్ తో అడ్మిషన్స్ కలవు. ఫోన్: 6305979755 [H-189384]

Real Estate

COMMERCIAL SALE
■ Financial Dist 25,000 Sft Leased Space For Sale 6% Return A Grade Building Fully Furnished Must See! Loan Available Value for Money. Call : 9966557533. [H-788576]

HOUSE FOR SALE
■ Shankarpalli Villa Type Ind House 3 Floors, Each Flr. 2 BHK N/E Plot 144 Sq Yrds, 3700 Sft HMDA, Bank Loan 1.8Cr. Neg. Ph: 9032001011. [H-189249]

PLOT FOR SALE
■ 5లక్షలు విలువగల 605 గ॥ ఫార్మ్ ల్యాండ్ 4 లక్షలు మా॥ 50 శ్రీ గంధం మొక్కలతో నారాయణఖేడ్, ముంబయి హైవే ఫేసింగ్ DTCP ప్లాట్స్ గజం: 1111/- మాత్రమే. ఫోన్ : 9849768476 [H-189285]
■ 1000Sq. Yds Commercial Plot / Shed for Sale at Sanathnagar Industrial Area. Brokers Excuse. Ph: 7675855508 [HA-471]

VILLAS FOR SALE
■ New-age design premium Villas for Sale in Raviryala for just Rs. 1.80 Crores. Contact : +91 7353585358 Sark Projects [HA-94703]

Services

■ శ్రీ రామ్ గోల్డ్ మీ బంగారం తాకట్టులో ఉందా? వడ్డీ చెల్లించ లేకపోతున్నారా? తాకట్టులో ఉన్న బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్ :9133214214 [H-788622]

BUSINESS SERVICE
■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్ లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ఫోన్ : 8886456484. [H-189273]
■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788740]

■ తెలంగాణ గోల్డ్ బయ్యర్స్: తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని విడిపించాలనుకుంటున్నారా? మీ బంగారాన్ని అమ్మాలనుకుంటున్నారా? తక్షణమే నగదు. సంప్ర: ఫోన్ : 9000030022 [H-788405]

BUSINESS OFFER
■ అర్జెంట్ రన్నింగ్‌లో ఉన్న బిజినెస్ కోసం జెన్యూన్ ఇన్వెస్ట్‌మెంట్ పార్ట్‌నర్ కావలెను. సంప్ర: 9603232008 [H-189474]
■ ఇంటి నుండి 100 రకాల ఉత్పత్తులతో రోజు సంపాదన. LED's, TVs, AC's, Mobiles కొత్తవి కొన/అమ్మబడును. EMI, Credit Cardలో బ్యాలెన్స్ ఉన్నవారికి Spot పర్సనల్/ బిజినెస్ ఫైనాన్స్ సహాయకై సంప్ర: 9100729447 [HA-3356]
■ Sipra కంపెనీ ప్రొవైడ్ అన్ని రకములైన బిజినెస్ ప్రాపర్టీ ప్రాజెక్టు కొరకు LAP & Agent's కావలెను. మంచి జీతం+కమీషన్. Cell: 9990752820. [T-1225444]
■ Running Burger Store for sale @kondapur, 10 years old, Daily Sale 25 k, Contact : 9959998092 [WB-22748]

FOR SALE
■ 6 లక్షల విలువగల వుడ్ వర్క్ గ్లాస్‌డోర్స్ ఫర్నీచర్, మెడికల్ షాప్‌కి సంబంధించినది అమ్మబడును. Opp. వైజయంతి థియేటర్, నాచారం, Hyd. Call: 9949673877 [H-796933]

SHOP FOR SALE
■ సికింద్రాబాద్, తాజ్‌మహల్ హోటల్ ప్రక్కన న్యూ బిజినెస్ మార్కెట్ ఏరియా ప్యాట్నీ బజార్‌లో, 170చ॥ అడుగుల షాపులు అమ్మకం లేదా రెంట్‌కు కలవు. మొబైల్ షాప్, మీసేవ, ఇసేవ, ట్రావెల్ ఏజెన్సీ, జ్యూవలరీ షోరూం, ఆఫీసులకు అనుకూలం. ఫోన్ : 8885870000, 9849123696. [HA-11743]

PERSONAL CARE

CHANGE OF NAME
■ I, Palle Praveen Kumar S/o. Late Palle Dhananjaiah Goud, R/o. Doodh Bowli, Bahadurpura, Hyd, Telangana - 500064, have changed my name to Palle Praveen Kumar Goud vide affidavit dated 18-08-2023 at Hydera bad. I hereafter declare that Palle Praveen Kumar and Palle Praveen Kumar Goud are one and same. [HA-13685]
■ I, Asia D/o Shaik Abdul Rahman Bawazeer, W/o Ali Bin Saleh Basa leeb, residing at 18-12-418/55/1/F Hafez Baba Nagar Opp Masjid e ikhlaas, Kanchanbagh, Bandlaguda, Hyderabad, Telangana - 500058, have changed my name and shall hereafter be known as Asia Bawazeer. [DA-8631]
■ I, Chiluka Vara W/o Barugu Prakash R/o 3-5-24/R-36, Rajeev Nagar, Moulali, Hyderabad, 500040 have changed my name to Barugu Varamma for all future purposes [WB-23326]
■ I, Inder Singh Hanuman S/o. Hanuman Singh Motilal R/o. 15-9141 to 143, Maharaj Gunj, Nampally Hyderabad-500012 have changed my name to H INDAR SINGH. [DA-28387]

LOST
■ I, Kallem Padma W/o. K. Shankar Reddy R/o. H.No. 58-108, Sri Ram Nagar Chintal, Hyd-055, Telangana, have lost my Original Passport No. S7757090 Issue Dt. 14/11/2018, while Travelling from Kompally to Quthbullapur by Bike, if anybody found Contact: 9705521121. [HA-13683]

OLD AGE HOME
■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-189473]

HOME NEEDS

PEST CONTROL
■ KS పెస్ట్ కంట్రోల్ టెర్మిట్ 2B/R 2300/-, 3B/R 2800/-, 10సం॥ల గ్యారెంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ 500/- సంప్ర: 8686101598, 9494914020 [HA-5256]

TOURS & TRAVELS
■ గోవా, కర్ణాటక గోకర్ణ, శృంగేరి, ధర్మస్థల, ఉడిపి, మూకాంబిక+20 క్షేత్రాలు 10 రోజులు Sep. 5న, దసరాకు Oct. 12న రామేశ్వరం, అరుణాచలం+30 క్షేత్రాలు 10 రోజులు, లక్ష్మీటూర్స్ - 9866246466 [HA-13656]

Wanted
■ డ్రైవర్స్, ఆయమ్మలు, ఫ్యామిలీలు కావలెను, మెగాసిటీ స్కూల్ హయత్‌నగర్. ఫోన్ : 9000568416, 9951236030 [H-788527]
■ కూకట్‌పల్లి (KPHB) ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ కొరకు హౌస్ కీపింగ్ లేడీస్ అర్జెంటుగా కావలెను. 8గం. డ్యూటీ, 4 వీక్లీ ఆఫ్స్, ESI+PF+ మంచి జీతం సంప్రదించండి : 9000888154 [H-788660]
■ శ్రీ సాయి హోం కేర్ 24/7 మా వద్ద వుండి మంచంమీద ఉన్న వృద్ధులకు సేవ చేయటానికి, పిల్లలను చూడటానికి పని వారు కావలెను. ఫోన్ : 9533909627, 9494071023 [H-189406]
■ కొత్తగా స్థాపించిన మా కంపెనీలో పనిచేయుటకు కావలెను. తగిన విధంగా సంపాదించుకునే అవకాశం స్మార్ట్ ఫోన్ వుండాలి, పార్ట్ టైం 8000. ఫుల్ టైం: 20000/- 9059610637, 9346764605, 9010555733 [W-1229254]
■ ఇంటిపని, బేబీకేర్, పేషెంట్‌కేర్, నర్సెస్ M/F డ్రైవర్, భార్యభర్తలు వంటపని, జీ: 15K to 30K, 8, 10, 24Hrs. రూం+భోజనం, లోన్, బోనస్ ఫ్రీ. ఫోన్:9160002192, 9160002193 [H-189518]
■ హైదరాబాద్ ఏరియాలో పనిచేయడానికి హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్ (లేడీస్/ జెంట్స్) జీతం : 10-15 వేలు. (చదువున్నా లేకున్నా). ఫోన్ : 8096309212 [H-788624]
■ ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ హైదరాబాద్‌లో వృద్ధులకు,పేషెంట్లకు సేవచేయుటకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు కా॥. జీ: 16,000-25000/-రూం+భో॥ఫ్రీ. ఫోన్: 9390343765 [H-189475]
■ Curry & Juice Point నందు పని చేయుటకు అనుభవం ఉన్న వంట మనిషి & హెల్పర్స్ కావలెను @ గుర్రంగూడ. Call: శ్రీనివాస్: 8143532932 [H-796935]
■ మీరు ఉంటున్న ఏరియాలో మేము నిర్వహించే ట్రైనింగ్ సెంటర్స్‌కు మహిళ సూపర్ వైజర్స్ కావలెను &ముత్యాల దండలు అల్లుటకు మహిళలు కావలెను. ఫోన్: 9014967289, 9014239385 [H-189386]
■ Wanted Bank Recovery Agent's and Telecallers for Tarnaka Hyderabad. Contact : 9553355559, 9703345559. [HA-94691]
■ We have a Job Openings in Concord Drugs Limited, L.B. Nagar for Degree candidates. Ph : 7032640251 [HA-1256]
■ Req. A Reputed Real estates company fresh / exp marketing exe's (Male/Female) Salary 15k to 50k. Sawera township pvt.ltd. Mehadipatnam. Ph: 9000004448. [HA-465]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు) ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : జాబ్లపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453